విలేకరులు కావలెను
తెలంగాణ వాణి
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
9703247143

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ వాణి
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
9703247143

సంపుటి: 16 | సంచిక : 65 | మంగళవారం 23. 6. 2026 | ఎడిటర్: జెరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00

## జిల్లాకో ఇంటిగ్రేటెడ్ భూ భారతి అమలు

- రైతు భూమికి చట్టబద్ధమైన రక్షణ, స్పష్టమైన హక్కులు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- భూ భారతి చట్టం అమల్లోకి వచ్చిన 2025 ఏప్రిల్ 14 నుంచి ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 3.65 లక్షల పాస్‌బుక్‌లు జారీ
- మొత్తం 9.25 లక్షల సాదాబైనామా దరఖాస్తులలో, ఇప్పటి వరకు ఆరు లక్షల దరఖాస్తుదారులకు నోటీసులు



## భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

- ప్రజల ప్రాణ భద్రతను కాపాడటమే లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి ఉండాలి
- రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- శాఖల మధ్య సమన్వయం అవసరం

# ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌ను అభివృద్ధి చేయండి

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- ఢిల్లీలోని రక్షణ శాఖ రాజ్‌నాథ్ సింగ్‌తో ముఖ్యమంత్రి భేటి
- గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయింపు
- రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టుల్లో ఒకటైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి సంబంధించి భూ సేకరణ
- యుటిలిటీస్ బదలాయింపు అంశాల్లో పూర్తిగా సహకరిస్తామని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి



హైదరాబాద్ తెలంగాణ వాణి)
భారత వాయు సేన ఆధ్వర్యంలో నిర్మించనున్న ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌ను అన్ని వసతులతో అభివృద్ధి చేయాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలోని రక్షణ శాఖ కార్యాలయం కర్తవ్య భవన్‌లో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్?తో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సోమవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయించినందుకు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టుల్లో ఒకటైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి సంబంధించి భూ సేకరణ, యుటిలిటీస్ బదలాయింపు అంశాల్లో పూర్తిగా సహకరిస్తామని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. ఆదిలాబాద్‌లో భారతీయ వాయు సేన ఆధ్వర్యంలో రానున్న ఎయిర్‌పోర్ట్ దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశమైనందున, దానిని భారీగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహకరిస్తామని రక్షణశాఖ మంత్రికి ముఖ్యమంత్రి తెలియజేశారు. భారత వాయుసేన టెర్మినల్‌తో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించనున్న పౌర విమానయాన శాఖకు చెందిన టెర్మినల్ బిల్డింగ్‌తో పాటుగా కార్గో, ఎంఆర్‌వో, హ్యాంగర్ సౌకర్యాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేందుకు సహకరించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఇటీవల మధ్య ఆసియాలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఎయిర్‌లైన్స్ తమ హ్యాంగర్స్‌ను ఏర్పాటు చేసుకోవడానికి సరైన ప్రదేశాలను అన్వేషిస్తున్నాయని, హ్యాంగర్ ఏర్పాటుకు అనుకూలమైనందున విజ్ఞప్తి చేశారు.

## వచ్చే ఐదేళ్ల చిట్టినాయుడు అండ్ టీంకు సినిమా చూపెట్టే బాధ్యత నాది

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం
- తప్పకుండా చెప్తున్నా.. నేను కేసీఆర్ సారంతా మంచోన్నైతే కాదు



## రోడ్డు ప్రమాదంలో డీటీఓ మృతి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, గణపురం మండలం చెల్పూరు శివారులో సోమవారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. రవాణా శాఖ కార్యాలయం ఎదుట జిల్లా రవాణా అధికారి (డీటీఓ) వెంకన్న వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా, బొగ్గు లోడుతో వెళ్తున్న ఓ లారీ అదుపుతప్పి ఆయనపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో వెంకన్నకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వెంకన్న మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## డీటీఓ మృతిపై సీఎం దిగ్భ్రాంతి..

- భూపాలపల్లిలో రోడ్డు ప్రమాదంలో డీటీఓ ఎం. వెంకన్న మృతి
- వెంకన్న కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని సీఎం హామీ

## కొత్తగా 'కొండల్ రెడ్డి బ్యాంక్' అని పెట్టడో ఏమో..

- మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు
- అచ్చంపేట బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం
- రేపు ఎనుముల కొండల్ రెడ్డి బ్యాంక్ అని పెట్టినా పెద్దరన్నారు
- మేము దాదాపు రూ.20 కోట్లు పెట్టి ఈ భూమి కొనుక్కున్నమం..



## తెలంగాణలో పలు జిల్లాలకు భారీ వర్షసూచన

- జిల్లాల్లో ఐదు రోజుల పాటు అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం
- ఏపీలో రాగల మూడు గంటల్లో..
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## కోచింగ్ సెంటర్‌లో ఘోర అగ్నిప్రమాదం



- ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలోని ఓ కోచింగ్ సెంటర్‌లో ఘటన
- 14కి పెరిగిన మృతుల సంఖ్య
- మృతుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం తరఫున రూ.2 లక్షల.
- క్షతగాత్రులకు రూ.50,000 చొప్పున నష్టపరిహారం
- ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపేందుకు వీలుగా అలీగఢ్‌లో సీఎం పర్యటన
- 'లఖ్‌నవూ ప్రమాదంలో ప్రజలు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం
- లోక్ సభ ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ

## ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ 100 సీట్లు గెలవడం ఖాయం

- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్
- వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎస్ఐఆర్‌పై నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ
- హాజరైన మీనాక్షి నటరాజన్‌తో కలిసి మహేశ్‌కుమార్ గౌడ్
- బీఆర్ఎస్ పాలనలో పదేళ్లపాటు దోపిడీ చేసి ఇప్పుడు కేటీఆర్ అసత్యాలు ప్రచారం
- బీఆర్ఎస్ దోపిడీని ప్రజలు మరిచిపోయారనే భ్రమలో కేటీఆర్





## వర్చువల్‌గా కోర్టుకు హాజరైన అల్లు అర్జున్

- షూటింగ్ వల్ల వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా న్యాయమూర్తి ఎదుట విచారణకు హాజరు
- కోర్టుకు హాజరుకావాలని 19 మంది నిందితులకు ఇటీవల ఆదేశాలు
- విచారణను న్యాయమూర్తి జులై 6కి వాయిదా

## అచ్చంపేట్‌లో ప్రీ-ప్రైమరీ తరగతుల ప్రారంభం



**ఎల్లారెడ్డి, జూన్ 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రీ-ప్రైమరీ తరగతులను కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, ఆర్డీవో రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు తరగతి గదులను సందర్శించి చిన్నారులతో మమేకమై అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నారులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఆర్ఓ సాయి భుజంగారావు, ఎంపీడీవో శివకుమార్, ఎంఈఓ తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జర్మనీ బాష పై పట్టు సాధిస్తే ఉద్యోగం ఇప్పించే భాధ్యత నాది



**మందమర్రి జూన్ 22 (తెలంగాణ వాణి విలేకరి)**
క్రమశిక్షణ నిబద్ధతతో జర్మనీ బాష పై పట్టు సాధించిన ప్రతి విద్యార్థి కి జర్మనీ లొ ఉద్యోగం ఇప్పిం చే భాధ్యత నాది అని రాష్ట్ర కార్మిక, ఉఫాధి కల్ప న శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి పేర్కొన్నా రు.మందమర్రి స్కిల్ డెవ లప్మెంట్ సెంటర్ లో నిరు ద్యోగ యువతి యువ కులతో కలిసి జర్మనీ భాష శిక్షణ తరగతులలో సోమ వారం ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లా డుతూ నిరుద్యోగ యువ తి యువకులలో క్రమ శిక్షణ ఏకాగ్రత సాధిం చాలనే తపన ఉంటే సాధించలేనిది ఏది ఉండ దని అన్నారు.ప్రజాపాలన ప్రభుత్వం నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో టామ్ కాం సంస్థ ద్వారా జర్మనీ లాంగ్వేజ్ ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసిందని అన్నారు.శిక్షణ పొందుతున్న యువతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సింగరేణి సంస్థ అన్ని సదుపాయా లు ఏర్పాటు చేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.విదేశాలలో స్థానిక నిబంధనల ప్రకా రం నడుచుకోవాలని, పనిలో బాస్ మేనేజ్మెంట్ 70 శాతం ఉంటే పని 30 శాతం ఉంటుందని, అభ్యర్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని, జర్మనీలో నైపుణ్యం కలి గిన యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. జర్మనీలో వారానికి కేవలం 32 నుండి 35 గంటల పని సమయం మాత్రమే ఉంటుందని, మిగతా సమయంలో ఇతర నైపు ణ్యాలను అభివృద్ధి చేసు కునే అవకాశం ఉంటుం దని తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఏరియా జి ఎం రాధాకృష్ణ సంబంధిత అధికారులు, శిక్షకులు, యువత, పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**




**నిర్మల్, జూన్ 22(తెలంగాణ వాణి ప్రతినిధి)**
అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.రెండో దశ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సోమవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో ఎంపీడీవో లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గుడిసెల్లో నివసించే అర్హులైన పేదలందరికీ రెండో దశలో ఇందిరమ్మ ఇండ్లను అందివ్వాలని తెలిపారు. రెండో దశలో మంజూరైన ఇండ్లు, దరఖాస్తుల పరిశీలన, అనుమతించిన ఇండ్లు, ఎంపీడీవో లాగిన్ ల నుండి కలెక్టర్ లాగిన్లకు పంపిన ఇండ్లు, తదితర వివరాలను మండలాల వారిగా ఎంపీడీవోలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదన్నారు. అనుమతుల ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. రోజు వారీగా సంబంధిత రిపోర్టులన్నీ తమకు అందజేస్తూ ఉండాలని వివరించారు. ప్రక్రియలో ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రాజంపేట సొసైటీ వద్ద రైతుల ఆందోళన

ఆన్లైన్‌లో బుక్ చేసుకున్నప్పటికీ యూరియా అందడం లేదంటూ రాజంపేట మండల కేంద్రంలోని సొసైటీ వద్ద రైతులు సోమవారం సాయంత్రం ఆందోళనకు దిగారు. ఉదయం నుంచి యూరియా కోసం ఎదురు చూస్తున్నా క్షణాల్లో స్టాక్ ఖాళీ అయిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా పంపిణీ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రత్యేక యాప్ విధానాన్ని రద్దు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ విధానం కారణంగా సకాలంలో యూరియా దక్కడం లేదని, ఆన్లైన్‌లో యూరియా బుక్ చేసుకోవడం ఎలా అనే విషయంపై సరైన అవగాహన లేక ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. ఈ క్రమంలో కొందరు రైతులు సొసైటీ సీఈఓను నిలదీశారు. యూరియా అందడం లేదని ఆవేదన చెందిన రాజంపేట గ్రామానికి చెందిన కుమ్మరి వెంకట్ అనే రైతు స్థానిక సొసైటీ ఎదుట పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. రోజుల తరబడి క్యూలైన్లలో నిల్చున్నా యూరియా అందకపోవడం, ఆన్లైన్‌లో యూరియా బుక్ చేసుకోవడంపై అవగాహన లేకపోవడంతో ఈ తీవ్ర నిర్ణయం తీసుకున్నట్లు రైతులు తెలిపారు. సకాలంలో స్పందించిన పోలీసులు రైతును అడ్డుకోవడంతో ప్రమాదం తప్పింది. అనంతరం అక్కడికి చేరుకున్న తహసీల్దార్ జానకి రైతును సముదాయించి నచ్చజెప్పారు. జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, ప్రతి రైతుకు యూరియా అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆన్లైన్‌లో బుక్ చేసుకున్న రైతులకు మంగళవారం ఉదయం యూరియా పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ జానకి, వ్యవసాయ అధికారి, సొసైటీ సీఈఓ రైతులకు వివరించడంతో ఆందోళన విరమించారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే మదన్ మోహన్ శంకుస్థాపన

### గొల్లపల్లిలో రూ.30 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం

**ఎల్లారెడ్డి, జూన్ 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే మదన్ మోహన్ శంకుస్థాపన చేశారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్థులు బోనాలతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. అలాగే గ్రామ మహిళల విజ్ఞప్తి మేరకు రూ.10 లక్షల నిధులతో నిర్మించనున్న మహిళా సంఘ భవనానికి కూడా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, గత రెండున్నర సంవత్సరాలుగా ఎల్లారెడ్డి



నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో ఎక్కడా రాజీ పడబోమని స్పష్టం చేశారు. మహిళల అభ్యర్థన మేరకు మహిళా సంఘ భవనాన్ని మంజూరు చేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ అధికారంలోకి వచ్చిన తర్వాత గొల్లపల్లి గ్రామానికి సీసీ రోడ్లు, సీఎం సహాయ నిధి చెక్కులు, మహిళా సంఘ భవనం, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, గృహజ్యోతి వంటి పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అందుబాటులోకి వచ్చాయని గ్రామస్థులు తెలిపారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి డీసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ పాటిల్, రామారెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదు

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**

**నిర్మల్, జూన్ 22(తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమ వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి



దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమానికి సంబంధించి జిల్లా ప్రత్యేక అధికారి సమీక్షా సమావేశానికి సిద్ధంగా ఉండాలన్నారు. శాఖలవారిగా చేపట్టిన కార్యక్రమాలు, సక్సెస్ స్టోరీలు, నివేదికలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా మహిళా శిశు



సంక్షేమ శాఖకు సంబంధించి "నషా ముక్త్ భారత్ అభియాన్" గోడ ప్రతులను కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి..

- సోఫీనగర్ గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు

**నిర్మల్, జూన్ 22(తెలంగాణ వాణి ప్రతినిధి)**
విద్యార్థులకు అందుతున్న వసతులు, భోజన నాణ్యతను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించేందుకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మండల ప్రత్యేక అధికారి బి. వెంకటేశ్వర్లు సోమవారం ఉదయం సోఫీనగర్‌లోని ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన హాస్టల్ గదులు, వంటశాల, పాఠశాల పరిం రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.



విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, వసతుల విషయంలో రాజీపడకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తనిఖీల్లో భాగంగా అదనపు కలెక్టర్ విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. అనంతరం వారి విద్యాభ్యాసం, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై ముచ్చటించారు. మెనూ ప్రకారం ప్రతిరోజూ రుచికరమైన, పౌష్టికాహారం అందుతున్నదా లేదా అని విద్యార్థులను అడిగి నిర్ధారించుకున్నారు.చదువులో ఏవైనా సందేహాలు ఉన్నా, సమస్యలు ఎదురైనా వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల సంక్షే మం, పాఠశాల అభివృద్ధి విషయంలో ఉపాధ్యాయులు, అధికా రులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలనలో ప్రిన్సిపాల్ డానియల్, ఎం. ఈ. ఓ పద్మ, ఉపాధ్యాయులు కల్పన, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిజాన్ని నిర్భయంగా రాయడమే నిజమైన జర్నలిజం

**మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**

**మందమర్రి, జూన్ 22 (తెలంగాణ వాణి విలేకరి):**
నిజాన్ని నిర్భయంగా రాయడమే నిజమైన జర్నలిజమని, అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని రాష్ట్ర కార్మిక, గనులు, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.మందమర్రి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏర్పాటైన సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు జి. చందర్, ప్రధాన కార్యదర్శి సలామొద్దీన్, కోశాధికారి సకినాల శంకర్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఆహ్వాన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం క్లబ్ అధ్యక్షుడు జి. చందర్ జర్నలిస్టుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి వివేక్ మాట్లాడుతూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా



పనిచేస్తూ ప్రజాసేవకు అంకితమై ఉన్న పాత్రికేయుల సేవలు అభినందనీయమని అన్నారు.గత ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను విస్మరించినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం వాటి పరిష్కారానికి కృషి చేస్తోందన్నారు. కోర్టులో కేసులు ఉండటంతో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపులో జాప్యం జరుగుతోందని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకాన్ని అమలు చేసేందుకు కృషి చేస్తామని, జర్నలిస్టులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అక్రిడిటేషన్ కార్డుల విషయంలో జిల్లా కలెక్టర్‌తో చర్చించామని, ప్రతి పత్రిక, మీడియా సంస్థకు రెండు అక్రిడిటేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మందమర్రిలో పబ్లిక్ స్కూల్, సోమనపల్లిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ల ఏర్పాటు ద్వారా నిరుపేద పిల్లలకు నాణ్యమైన ఉచిత విద్య అందించనున్నట్లు తెలిపారు. పట్టణ సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని, జర్నలిస్టులు ప్రజా సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం మంత్రి వివేక్, తహసీల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజలింగంను ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పాత్రికేయులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# లక్షెట్టిపేట్ ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన ఎం ఎల్ ఏ.

**లక్షెట్టిపేట జూన్ 22(తెలంగాణ వాణి).**
పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సందర్శించారు. అక్కడి పరిస్థితులను మరియు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను స్వయంగా పలకరించి వారి ఆరోగ్య పరిస్థితులు, అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులు, సిబ్బందితో సమావేశమైన ఎమ్మెల్యే ఆసుపత్రిలో పరిశుభ్రత, రోగులకు మెరుగైన సేవలు అందించే విషయంలో పలు సూచనలు చేశారు. ఆసుపత్రి పవిత్రతను కాపాడే ఉద్దేశ్యంతో అధికారులు, ప్రజాప్రతినిధులు సహా ఎవరైనా ఆసుపత్రి లోపలికి ప్రవేశించే సమయంలో చెప్పులు బయట విడిచి రావాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..లక్షెట్టిపేట్ మున్సిపాలిటీలో కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులపై కూడా ఎమ్మెల్యే స్పందించారు. పట్టణ అభివృద్ధికి అత్యంత కీలకమైన రోడ్డు వెడల్పు పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపేది లేదని అన్నారు. ఎవరి అడ్డంకులు వచ్చిన అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు, మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట్ మున్సిపల్ కమిషనర్ విజయ్, ఎం



ఆర్ ఓ దిలీప్ కుమార్, మున్సిపల్ చైర్మన్ దొంత అంజలి - నర్సయ్య, వైస్ చైర్మన్ మోత్కూరి రాజేశ్వరి- వెంకటస్వామి గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేమ్ చంద్, వైస్ చైర్మన్ ఆరీఫ్, కౌన్సిలర్లు, పట్టణ అధ్యక్షులు సయ్యద్ షాహిద్ అలీ, జిల్లా ఆర్ జీ పీ ఆర్ ఎస్ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, జిల్లా నాయకులు చల్లా నాగభూషణం , పూర్ణచందర్ రావు, సర్పంచ్ లు, కార్పొరేటర్లు, ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్



**నకిరేకల్, జూన్ 22 (తెలంగాణ వాణి)**
నకిరేకల్ పట్టణంలోని నారాయణరెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సూర్యచందర్ రావు ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరై నూతన అధ్యక్షుడు సూర్యచందర్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో లయన్స్ క్లబ్ పోషిస్తున్న పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు. వైద్యం, విద్య, రక్తదానం, పర్యావరణ పరిరక్షణ వంటి సేవా కార్యక్రమాల్లో క్లబ్ మరింత ముందుండాలని సూచించారు. సమాజ సేవా కార్యక్రమాలకు ప్రభుత్వం తరఫున అన్ని విధాల సహకారం అందిస్తామని ప్రభుత్వ విప్ వేముల వీరేశం తెలిపారు.

## యూరియా యాప్ రద్దు చేయాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం ధర్నా



**జూలూరుపాడు, జూన్ 22 (తెలంగాణ వాణి)**
రైతులకు ఇబ్బందికరంగా మారిన యూరియా యాప్‌ను తక్షణమే రద్దు చేసి, పాత పద్ధతిలో యూరియా పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జూలూరుపాడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యాసా రోశయ్య, సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సాగు పనులు ప్రారంభమైన సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పెరుగుతున్న వ్యవసాయ పెట్టుబడులు, పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం వల్ల రైతాంగం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన ఎరువులు, డీజిల్, పెట్రోల్ ధరలను తగ్గించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పంట రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల రూపాయలకుపైగా ఉన్న పంట రుణాలను పూర్తిగా మాఫీ చేసి రైతులకు కొత్త రుణాలు మంజూరు చేయాలని కోరారు. మార్కెట్‌లో నకిలీ విత్తనాలు, నాసిరకం పురుగుమందులు విక్రయిస్తూ రైతులను మోసం చేస్తున్న వ్యాపారులపై పీడీ చట్టం కింద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, రైతు సంఘం నాయకులు యాలంకి మధు, ఎస్.కె. నాగుల్ మీరా, సిరిపురపు వెంకటేశ్వర్లు, తూము కోటయ్య, పొనేకంటి వెంకటేశ్వర్లు, ఊడల సుధా, చెరుకుమల్లి రాజేశ్వరరావు, ఎస్.కె. చాంద్ పాషా, చీమకుర్తి సంతోష్, పసుపులేటి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగంలో తెలంగాణ వెన్నెముకగా నిలిచింది : వాకిటి శ్రీధర్




**వనపర్తి, జూన్ 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
వ్యవసాయ రంగంలో తెలంగాణ దేశానికి వెన్నెముకగా నిలిచిందని బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ అన్నారు. సోమవారం ఘణపురం, గోపాల్‌పేట్ మండలాల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు, రైతు బీమా వంటి పథకాల ద్వారా రైతులకు అండగా నిలిచారని, తెలంగాణను దేశంలోనే వ్యవసాయ రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల్లో సగం చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభినందిస్తామని అన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, రైతులు పండించిన పంటను ప్రభుత్వం పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. మాజీ ఎంపీపీ కృష్ణానాయక్ మాట్లాడుతూ, ఘణపసముద్రం ద్వారా వేల ఎకరాలకు సాగునీరు అందించడంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కీలక పాత్ర పోషించారని అన్నారు. ముంపు బాధిత రైతులకు హామీ ఇచ్చిన నష్టపరిహారాన్ని ప్రభుత్వం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు.

## ప్రజావాణిలో ఆర్ కొత్తగూడెం గ్రామ సమస్యలపై వినతి

**ఆర్.కొత్తగూడెం, జూన్ 22 (తెలంగాణ వాణి)**



కొత్తగూడెం కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆర్.కొత్తగూడెం గ్రామానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లుతూ గ్రామ ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. సీనియర్ నాయకుడు ఇందల రమేష్ బాబు, గ్రామ పంచాయతీ సర్పంచ్ తుత్రం రవికుమార్, ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు ఆధ్వర్యంలో ఈ వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామ ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 108 అంబులెన్స్‌ను కేటాయించాలని వారు కోరారు. ప్రస్తుతం అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాగే ఎస్సీ కాలనీలోని అంగన్వాడీ కేంద్ర భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని, చిన్నారుల భద్రత దృష్ట్యా వెంటనే నూతన భవనం నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఇదే సందర్భంగా గ్రామ పంచాయతీకి తగిన స్థాయిలో భవనం లేకపోవడంతో పరిపాలనా కార్యక్రమాల నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొంటూ, పంచాయతీ భవనాన్ని మంజూరు చేయాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన అధికారులు సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జలగం రాజలక్ష్మి, చింతకాయల స్వరూప, కణితి రజిని తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ**
**భద్రాచలం, జూన్ 22 (తెలంగాణ వాణి)**
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ అధికారులను ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావడానికి ప్రజావాణి




వేదికగా ఉపయోగించుకోవాలని సూచించారు. రెవెన్యూ, భూ వివాదాలు, పింఛన్లు, సంక్షేమ పథకాలు, నిరుద్యోగ సమస్యలు, వ్యక్తిగత ఇబ్బందులు తదితర అంశాలకు సంబంధించిన అనేక దరఖాస్తులు అందాయని తెలిపారు. స్వీకరించిన ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేసి సంబంధిత శాఖాధిపతులకు పంపిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఫిర్యాదుపై శాఖల అధికారులు వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేసి నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలని, పెండింగ్‌లో ఉంచకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తహసీల్దార్ తోట రవికుమార్, ఆర్ అండ్ బి డీఈ సతీష్‌తో పాటు డివిజన్ పరిధిలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

**గిరిజన దర్బార్‌లో ఐటీడీఏ పీఓ రాహుల్**
**భద్రాచలం, జూన్ 22 (తెలంగాణ వాణి)**
గిరిజన ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించి ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొని గిరిజనుల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనులు భూ సమస్యలు, పోడు భూముల పట్టాల మార్పులు, రైతుబంధు రుణాలు, తాగునీటి సౌకర్యం, వ్యవసాయ బోర్లు, విద్యుత్ కనెక్షన్లు, గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలు, స్వయం ఉపాధి శిక్షణలు, వైద్య సహాయం తదితర అంశాలపై అర్జీలు సమర్పించారు. ప్రతి దరఖాస్తును పరిశీలించిన పీఓ రాహుల్, సమస్యల స్వభావాన్ని బట్టి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించడం ఐటీడీఏ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యానికి తావు లేకుండా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా అధికారులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్, గురుకులం, ఉద్యానవన, హౌసింగ్, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ పేరుతో ఓటు హక్కులను హరించే కుట్రలను తిప్పికొట్టాలి

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.**
**వరంగల్, జూన్ 22 (తెలంగాణ వాణి)**
పశ్చిమ నియోజకవర్గ ఎస్ ఐ ఆర్ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ శిక్షణ కార్యక్రమం డి కన్వెన్షన్ హాల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ శిక్షణ కార్యక్రమంలో టి పి సి సి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొని బూత్ లెవల్ ఏజెంట్లు , పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ,ఏడాది క్రితమే రాహుల్ గాంధీ




దేశవ్యాప్తంగా జరుగుతున్న ఓటు చోరీ ప్రయత్నాలపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించి, బీజేపీ చేస్తున్న కుట్రలను దేశం ముందు బయటపెట్టారని అన్నారు. ఎన్నికల వ్యవస్థను ప్రభావితం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని బలహీనపర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఎంపీ విమర్శించారు. ఇతర రాష్ట్రాల్లో ముఖ్య మంత్రులుగా పనిచేసిన నాయకులు సైతం తమ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలవలేని పరిస్థితిని బీజేపీ సృష్టించిందని అన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతమని పేర్కొన్నారు. ఎస్ ఐ ఆర్ పేరుతో ఓటరు జాబితాల్లో మార్పులు చేసి ప్రజల ఓటు హక్కులను హరించే కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి బూత్ స్థాయి కార్యకర్త, బి ఎల్ ఏ తమ పరిధిలోని ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఇనుము రేషన్ ఫారంను తప్పనిసరిగా సక్రమంగా నింపాలని సూచించారు. ఓటరు జాబితాలో ఎలాంటి అక్రమాలు, తొలగింపులు లేదా మార్పులు జరిగినా వెంటనే స్పందించాలని సూచించారు.వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అంకితభావంతో పని చేయాలని డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు. బీజేపీ కుట్రలను తిప్పికొట్టి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అందరూ ఐక్యంగా కృషి చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు.

## వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో రాయితీ

**టియుడబ్ల్యూ జే( ఐ జే యు) జిల్లా అధ్యక్షులు మాధవరావు**
**వనపర్తి : జూన్ 22, (తెలంగాణ వాణి ప్రతినిధి ):**
గత పదేళ్లుగా జర్నలిస్టుల పిల్లలకు విద్యాభారం తగ్గించేందుకు యూనియన్ కృషి చేస్తోందనీ టీయూడబ్ల్యూజే (ఐజేయు) వనపర్తి జిల్లా అధ్యక్షులు మాధవరావు స్పష్టం చేశారు. జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీలు కల్పిస్తూ సోమవారం విద్యాశాఖ ప్రొసీడింగ్స్ జారీ చేసింది. ఈ మేరకు సోమవారం జిల్లా విద్యాశాఖ ఏవో చేతుల మీదుగా ఉచిత విద్య ప్రొసీడింగ్స్ ప్రతులను టియుడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ జిల్లా అధ్యక్షులు డి. మాధవరావు కు అందజేశారు. 2026-28 విద్యా సంవత్సరానికి గాను జిల్లా కలెక్టర్ జారీ చేసిన అక్రిడిటేషన్ కార్డులు కలిగిన జర్నలిస్టుల పిల్లలకు ఒకరికి పూర్తిగా ఉచిత విద్య, రెండో బిడ్డకు 50 శాతం ఫీజు రాయితీతో విద్య అందించాలని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు సూచించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు మాధవరావు మాట్లాడుతూ, గత పదేళ్లుగా జర్నలిస్టుల పిల్లలకు విద్యాభారం తగ్గించేందుకు యూనియన్ కృషి చేస్తోందన్నారు. వారి ప్రతిపాదన మేరకు ప్రతి ఏడాది విద్యాశాఖ అధికారులు ఒక విద్యార్థికి పూర్తి ఫీజు మినహాయింపు, మరో విద్యార్థికి 50 శాతం



ఫీజు రాయితీ కల్పించేలా సర్క్యులర్ జారీ చేస్తున్నట్లు తెలిపారు. సమాజానికి సమాచారాన్ని అందించడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి కుటుంబాలు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు ఈ రాయితీలను అమలు చేసి జర్నలిస్టుల కుటుంబాలకు సహకరించాలని కోరారు. ఈ నిర్ణయం జర్నలిస్టుల పిల్లల విద్యాభారాన్ని తగ్గించడంలో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్‌ల హక్కుల పరిరక్షణకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేత



**చౌటుప్పల్, జూన్ 22 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల్ మండల ఉప సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు బొమ్మకంటి కిషోర్ ఆధ్వర్యంలో సోమవారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసి ఉప సర్పంచ్‌ల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం మరియు స్థానిక సంస్థల బలోపేతానికి సంబంధించిన పలు డిమాండ్లతో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల కొన్ని సోషల్ మీడియా వేదికలు మరియు టెలివిజన్ ఛానళ్లలో ఉప సర్పంచ్‌ల చెక్కు సంతకం అధికారాలను రద్దు చేయనున్నట్లు వస్తున్న వార్తలపై ఉప సర్పంచ్‌లు ఆందోళన వ్యక్తం చేశారు. ఉప సర్పంచ్‌లకు ప్రస్తుతం ఉన్న హక్కులు, అధికారాలను యథాతథంగా కొనసాగించాలని ఎమ్మెల్యే ని కోరారు. అదేవిధంగా గ్రామ పంచాయతీల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ స్థానిక ప్రజా ప్రతినిధులుగా సేవలందిస్తున్న ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ఆర్థిక భద్రత కోసం తగిన గౌరవ వేతనాలు కల్పించాలని కోరారు. ఈ అంశాలపై స్పందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం స్థాయిలో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల సురేందర్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు బాతరాజు ధనుంజయ్, మండల ప్రధాన కార్యదర్శి బోయే సదానందం, మండలంలోని ఉప సర్పంచ్‌లు ఫకీర్ శ్రీనివాస్ రెడ్డి, గడ్డం సత్యం, చిన్నం బాలరాజు, ఉప్పునూతల నరసింహ, పెరుమాండ్ల లింగస్వామి, ప్రభాకర్ రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే మనందరి లక్ష్యం.

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్.**
**హనుమకొండ జూన్ 22 (తెలంగాణ వాణి టౌన్)**




డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే మనందరి ప్రధాన లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రపంచ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకొని మత్తు పదార్థాల నియంత్రణ విభాగమైన తెలంగాణ ఈగల్ ఫోర్స్ విభాగం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం కల్పిస్తూ నూతనంగా రూపొందించిన వాల్ పోస్టర్లను వరంగల్ పోలీస్ కమషనర్ సోమవారం అవిష్కరించారు. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నేటి నుండి వారం రోజులు పాటు వరంగల్ పోలీస్ కమిషనరేట్ నిర్వహించే అవగాహన కార్యక్రమాలపై వరంగల్ పోలీస్ కమిషనర్ సిసిఆర్‌బి ఏసిపి డేవిడ్ రాజును అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ముమ్మరంగా ప్రచారం కోనసాగించాలని, ముఖ్యంగా పాఠశాలలు, కళాశాల విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకుగాను పెద్ద సంఖ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పనిచేసే సైనికుడిగా విద్యార్థులను తీర్చిదిద్దాలని, యువతను మత్తు బానిసలుగా మారకుండా యువతను కాపాడుకోవాల్సిన బాధ్యతని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు.

## పంట మార్పిడితో రైతన్నకు మేలు

**మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్.**
**మెదక్ / టేక్మాల్ / జూన్ 22 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**



పంట మార్పిడితో రైతులకు మేలు జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ తెలి పారు. సోమ వారం మండల కేంద్రమైన టేక్మాల్ రైతు వేదికలో జాతీయ ఆహార భద్రతా పథకంలో భాగంగా రైతులకు పెసర.కంది విత్తనాలను రైతులకు సబ్సిడీపై అందించారు. ప్రతి ఏటా ఒకే పంట కాకుండా పంట మార్పిడి చేస్తే అధిక దిగుబడి సాధించవచ్చునని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట చిరుధాన్యాల సాగును, పప్పు దినుసుల సాగు వైపు రైతులు మొగ్గుచూపాలన్నారు. వర్షాలను తట్టుకొని అతి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడును ఇచ్చే పంటలను సాగు చేయాలని సూచించారు. పప్పుదినుసుల సాగు జులై 15వ తేదీ వరకు సాగు చేసుకో వచ్చని ఆయన సూచించారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలని సూచించారు.

# మొహరం వేడుకల్లో శాంతిభద్రతలకు ప్రత్యేక చర్యలు

**-జిల్లా అధికారులతో సమావేశం అదనపు కలెక్టర్ వి.రాములు**

**మంచిర్యాల, జూన్ 22 (తెలంగాణ వాణి):**
మొహరం పండుగను మత సామరస్యంతో, ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు పిలుపునిచ్చారు. సోమవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మొహరం పండుగ ఏర్పాట్లపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి మామిడి భగవాన్ రెడ్డి, వివిధ మండలాల తహసిల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 26న జరగనున్న మొహరం పండుగను శాంతియుతంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పీరీల నిర్వహణ, ఊరేగింపుల సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు




ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, నిరంతర విద్యుత్ సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రార్థనల సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రార్థనా మందిరాలు, పీరీల వద్ద పరిశుభ్రత పాటిస్తూ అంతర్గత రహదారులపై సరైన లైటింగ్ సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవసరమైన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అగ్నిమాపక శాఖ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే గ్యాస్ సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా పౌరసరఫరాల శాఖ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం:మంత్రి గడ్డం వివేకానంద

**మంచిర్యాల, జూన్ 22 (తెలంగాణ వాణి):**
జైపూర్ మండల కేంద్రంలో 25 లక్షల రూపాయల సి.ఎస్.ఆర్ నిధులతో నిర్మించనున్న సామాజిక భవనానికి రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పోలీసు అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా అన్ని రంగాలలో చర్యలు చేపడుతో ఒదన్నారు. రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాల ద్వారా ఆఖరు గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయానికి అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని, రైతులు అసత్య ప్రచారాన్ని నమ్మకుండా యాప్ ద్వారా అవసరమైన మేరకు మాత్రమే కొనుగోలు చేయాలని



సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, రైతు భరోసా వంటి పథకాల అమలుతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మందమర్రి ప్రాంత యువతకు జర్మనీ భాష శిక్షణ, ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగ శిక్షణ అందించే కార్యాచరణ కొనసాగుతోందన్నారు. అనంతరం భీమారం మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 66 లక్షల రూపాయల సమగ్ర శిక్ష నిధులతో నిర్మించిన అదనపు వసతి గదులను ప్రారంభించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. చెన్నూర్‌లో 100 పడకల ఆసుపత్రి ప్రారంభం, విద్యాసంస్థల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తదుపరి చెన్నూర్ మండలం లింగంపల్లి, కోటపల్లి మండలం పారుపల్లి గ్రామాల్లో పూజా కార్యక్రమాల్లో పాల్గొని గ్రామాభివృద్ధి పనులకు నిధులు ప్రకటించారు. కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సింగరేణిలో బొగ్గు చోరీ ఆరోపణలు అవాస్తవం

**మందమర్రి జూన్ 22 (తెలంగాణ వాణి విలేకరి)**
సింగరేణి లొ బొగ్గు చోరీ అయ్యిందనే అరోపణలు అవాస్తవమని అంకిత భావం తో సంస్థ అభివృద్ధి కి పాటు పడుతున్న ఉద్యో గుల మనోస్థైర్యాన్ని దెబ్బ తీయడమేనని ఏరియా జి ఎం రాధాకృష్ణ పేర్కొన్నా రు. మందమర్రి జీఎం కార్యాలయంలోని కాన్ఫ రెన్స్ హాల్ లొ సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. ఈ సంద ర్భంగా పాల్గొన్న జి ఎం ఎన్.రాధాకృష్ణ మాట్లా డుతూ ప్రతి టన్ను బొగ్గు పై పటిష్ట పర్యవేక్షణ అత్యాధునిక సాంకేతికత తో పారదర్శక రవాణా వ్యవస్థ జరుగుతుందని అన్నారు. సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి ప్రతి ష్టాత్మక పారిశ్రామిక విని యోగదారులకు నాణ్య మైన బొగ్గును సరఫరా చేస్తూ జాతీయ అభివృద్ధి లో కీలక పాత్ర పోషిస్తోం దని అన్నారు. బొగ్గు రవాణా వ్యవస్థ సింగ రేణిలో ఉత్పత్తి అయ్యే బొగ్గులో సుమారు 85 శాతం రైల్వే మార్గం ద్వారా, మిగిలిన 15 శాతం రోడ్డు మార్గం ద్వారా వినియోగ దారు లకు సరఫరా చేయబడు తోందని అన్నారు. బొగ్గు ఉత్పత్తి అయిన క్షణం నుంచి వినియోగదారుడి వద్దకు చేరే వరకు ప్రతి దశలో డిజిటల్ పర్య వేక్షణ, భద్రతా తనిఖీలు, ఆన్లైన్ రికార్డింగ్ వ్యవస్థ లు అమల్లో ఉంటాయని అన్నారు. రోడ్డు మార్గం ద్వారా బొగ్గు రవాణా



హైదరాబాద్ లోని మార్కె టింగ్ విభాగం ద్వారా సాప్ ఆధారిత వ్యవస్థలో బొగ్గు స్వీకరించాలో కేటాయించిన పరిమా ణానికి అనుగుణంగా బొగ్గు లోడ్ అయిన తర్వా త మాత్రమే కంప్యూ టర్ జనరేట్ చేసిన అధికారిక వే-బిల్ జారీ చేసి వాహనా న్ని విడుదల చేస్తారని అన్నారు. జి పి ఎస్ జియో ఫెన్సింగ్ ఆధారిత పర్య వేక్షణ బొగ్గు రవాణా చేసే వాహనాలన్నింటికీ జి పి ఆర్ ఎస్ ట్రాకింగ్ వ్యవస్థ అమలులో ఉందని, వాహనం ఎక్కడ ఉంది? ఏ మార్గంలో వెళ్తుంది. ఎక్కడ ఆగింది? గమ్యస్థానానికి చేరిందా? అనే వివరాలు రియల్టైమ్లొ పర్యవేక్షించబడుతాయని అన్నారు. సింగరేణి గను లు, వెయిబ్రిడ్జు, సి ఎచ్ పి లు, ఎంట్రీ-ఎగ్జిట్ గేట్లు, రైల్వే సైడింగ్లు, స్టాక్ యార్డుల వద్ద ఆర్ ఎఫ్ ఐ డి ఆధారిత బూమ్ బ్యారి యర్లు, సి సి టి వి కెమెరా లు ఏర్పాటు చేయబడ్డా యని అన్నారు. ప్రతి వ్యాగ ను నిర్దిష్ట పరిమాణంలో బొగ్గు లోడింగ్ జరుగు తుందని, మొత్తం ప్రక్రియ సాప్ ఆధారంగా నిర్వహిం చబడుతుందని లోడింగ్ పూర్తయిన వెంటనే విని యోగదారునికి డిజిటల్ సమాచారం అందుతుం దని అన్నారు. అనంతరం రైల్వే శాఖ బొగ్గును గమ్య స్థానానికి తరలిస్తుందని అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు ఆకస్మిక తని ఖీలు. చెకోపోస్టులు, స్టాక్ యార్డులు, రవాణా మార్గాలపై సర్ప్రైజ్ రైడ్లు. ఉంటాయని అన్నారు. అందువల్ల బొగ్గు మాయ మవడం లేదా చోరీ జరగ డం వంటివి అసత్య ఆరోపణలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం జి.ఎల్. ప్రసాద్, కే కే ఏజెంట్ ఎం.డి.కాదిర్, కే కే ఓ సి ప్రాజెక్ట్ ఆఫీసర్ డి.రాంబాబు, శాంతిఖని ఏజెంట్ సంతోష్ కుమార్, ఐ ఈ డి డి జి ఎం కే. కిరణ్ కుమార్, డి వై పి ఎం (పర్సనల్) డి. విజయ్ సందీప్ , ఇన్చార్జి క్వాలిటీ మేనేజర్ డి.ప్రదీప్ కుమార్, సీనియర్ పి ఓ ఆర్. సత్యనారాయణ పాల్గొన్నారు.

# చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా అందే సురేష్ నియామకం..

**శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు**

**చిగురుమామిడి జూన్ 22 ( తెలంగాణ వాణి విలేఖరి )**
చిగురుమామిడి:కాంగ్రెస్ పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షుడిగా ఇందుర్తి గ్రామానికి చెందిన అందే సురేష్ ను నియ మిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అందే సురేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణతో పనిచేసే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి గుర్తింపు ఉంటుందని మరోసారి రుజువైందన్నారు. మండల అధ్యక్షుడిగా తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు, జిల్లా అధ్యక్షుడు మేడిపల్లి సత్యంకు సురేష్ ధన్యవాదాలు తెలిపారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్




పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పనిచేస్తూనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని చెప్పారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డిని అందే సురేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ శాలువాలు కప్పి సురేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఎనిమిది సంవత్సరాల పాటు తనకు సహకరించిన కార్య కర్తలకు, నాయకులకు తిరుపతి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలగందుల లక్ష్మణ్, ఠాకూర్ రానా ప్రతాప్ సింగ్, వర్కోలు సంతోష్ కుమార్, కక్కెర్ల వెంకటేశం గౌడ్, పొన్నం ప్రశాంత్, ఎనగందుల శివకుమార్, కొమ్ము సందీప్, చెన్నవేణి మల్లయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులను కాపాడుకుందాం

**ధర్మారం కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఏ షీలా**

**ధర్మారం :జూన్ 22( తెలంగాణ వాణి)**
ప్రభుత్వ బడులను కాపాడుకుందాం అనే నినాదంతో ధర్మారం మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో ధర్మారం కాంప్లెక్స్ హెడమాస్టర్ ఏ షీలా ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు సోమవారం అవగాహన కల్పించారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ లు పెంచేందుకు ముందుకు రావాలని స్థానిక సర్పంచ్ దూడ ప్రియాంక తిరుపతి తో కలిసి అవగాహన చర్యలు చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ అంకణబద్దులు కావాలని సూచించారు. బడి పిలుస్తోంది ప్రచారం అనే విద్యాశాఖ పిలుపుమేరకు స్వయంగా గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వ బడుల ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నాట్లు ఆమె తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ విద్య ఆశాజ్యోతి గా ఉంటుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం భోజనం లాంటి సౌకర్యాలను ప్రభుత్వం కలిగిస్తుందని ప్రైవేటు పాఠశాలలలో అడ్మిషన్ లు పొంది అప్పుల పాలు కావద్దని షీలా సూచించారు. సర్పంచ్ దూడ ప్రియాంక తిరుపతి కూతురు స్నేహిత 2 వ తరగతి ని సాయి మణికంఠ మోడ్రన్ హై స్కూల్, ఉప సర్పంచ్ కోల తిరుపతి కుమారుడు అద్విక్ బ్రిలియంట్ మోడల్ స్కూల్, వార్డు సభ్యుడు కొమ్ము మహేందర్ కుమారుడు మనవిరాట్, కూతురు విద్మహి లను స్మార్ట్ కిడ్స్ ప్లే స్కూల్ నుండి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం శుభ పరిణామం వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంటపల్లి ఎంపీపీ



ఎస్ హెడ్మాస్టర్ విజయలక్ష్మి, ఉపాధ్యాయుడు సురేందర్, ఉప సర్పంచ్ కోలా తిరుపతి, ఏఎంసి డైరెక్టర్ ఆవుల శ్రీనివాస్, వార్డు సభ్యులు కొమ్ము మహేందర్, అంగన్వాడి టీచర్ అరుణ, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ దేవి సుజాత, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉస్మాన్‌నగర్ గ్రామంలో బస్సు సర్వీసుల కోసం ఆర్టీసీ అధికారులకు వినతి



**తెల్లాపూర్ జూన్ 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఉస్మాన్‌నగర్ గ్రామ ప్రజల రవాణా సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంతగిరిపల్లె ఉమేశ్వర్, డొక్కారి రవీందర్ రెడ్డి చొరవ తీసుకుని ఆర్టీసీ అధికారులను కలిసి బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా అంతగిరిపల్లె ఉమేశ్వర్, డొక్కారి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రతినిధులు ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో బస్సు సర్వీసులు లేక విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. గ్రామ ప్రజల సమస్యను సానుకూలంగా పరిగణించి వీలైనంత త్వరగా ఉస్మాన్‌నగర్ కు  బస్సు సర్వీసులు ప్రారంభించాలని వారు అధికారులను కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు అంతగిరిపల్లె ఉమేశ్వర్, డొక్కారి రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం హసన్‌పర్తి పోలీసుల విస్తృత తనిఖీలు

**హసన్‌పర్తి, జూన్ 22 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచనల మేరకు హసన్‌పర్తి పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. హసన్‌పర్తి పరిధిలోని జాతీయ రహదారి-563తో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పరిసర ప్రాంతాల్లో స్థానిక పోలీసులు, డాగ్ స్క్వాడ్ బృందం సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. కిరాణా దుకాణాలు, హోటళ్లు, అనుమానాస్పద ప్రాంతాలు, వాహనాలను ప్రత్యేకంగా శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్స్ సహాయంతో క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ




పాఠశాలలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఇన్స్పెక్టర్ ఆకునూరి మహేందర్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు. ప్రజలు డ్రగ్స్,గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయం,రవాణా జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచార అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తిప్రధానోపాధ్యాయురాలు సుజాత, పోలీస్ అధికారులు, సిబ్బంది, డాగ్ స్క్వాడ్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు

# జైపూర్ పోలీస్ స్టేషన్‌లో డీసీపీ ఆకస్మిక తనిఖీ




**జైపూర్,జూన్ 22 (తెలంగాణ వాణి):**
ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలనే లక్ష్యంతో మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ సోమవారం జైపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో నిర్వహణ, రికార్డులు, నేర నియంత్రణ చర్యలను పరిశీలించారు. మొదట రిసెప్షన్ కేంద్రాన్ని సందర్శించిన డీసీపీ అక్కడ ఉన్న బాధితులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఫిర్యాదులను వెంటనే స్వీకరించి చట్టపరిధిలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఎస్ఐ భూమేష్‌కు సూచించారు. అనంతరం రిసెప్షన్ రికార్డులను పరిశీలించి వాటి నిర్వహణపై ఆరా తీశారు. పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలు, వారికి కేటాయించిన బాధ్యతలపై సమీక్ష నిర్వహించారు. అలాగే చట్టవ్యతిరేక కార్యకలాపాలపై సేకరిస్తున్న సమాచారం, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు .పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని పరిశీలించిన డీసీపీ శాంతిభద్రతల పరిరక్షణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. సిబ్బంది శాఖాపరమైన సమస్యలను కూడా తెలుసుకుని ప్రజలకు మరింత బాధ్యతాయుతంగా, సమర్థవంతమైన సేవలు అందించాలని ఆదేశించారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు గోడగడియారాల పంపిణీ



**నాగిరెడ్డిపేట మండలం జూన్ 22:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలోని ఎంపీడీవో కార్యాలయానికి కలెక్టర్ ఆదేశాల మేరకు 150 గోడ గడియారాలను మంజూరు చేసి ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ కు అప్పగించారు . ఇట్టి గడియారాలను మండలంలోని ప్రతి గ్రామంలో పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లకు గోడ గడియారాలు పంపిణీ చేయాలని కలెక్టర్ సూచించారు . ఇట్టి కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు .

## అర్హులైన పౌరులందరినీసర్‌లో భాగస్వామ్యం చేయాలన్న మెదక్ జిల్లా కలెక్టర్



**మెదక్ జిల్లా 22: (తెలంగాణ వాణి ప్రతినిధి)**

జిల్లాలో అర్హులైన పౌరులందరూ ఈ ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాశీలో భాగస్వామ్యం చేయాలని, ఓటరు జాబితాలో తమ పేరును సరిచూసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించేందుకు అందరూ సహకరించాలని సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ఈ నెల జూన్ 25 నుండి జూలై 24 వరకు జరుగుతుందని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ బూత్ కేంద్రానికి ఒక బూత్ ప్రతినిధిని నియమించి వివరాలు అందించాలన్నారు. బూత్ స్థాయి అధికారులు (దీూలు) ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహిస్తారని, అర్హులైన ప్రతి ఒక్కరూ వారికి అవసరమైన వివరాలు అందించాలని కోరారు. ఓటరు జాబితాలో పేరు చేర్చడం, తొలగించడం, సవరణలు చేయడం వంటి సేవలను https://voters.eci.gov.in?? వెబ్‌సైట్ ద్వారా లేదా ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చని తెలిపారు. అలాగే ఓటరు హెల్ప్‌లైన్ యాప్ ద్వారా కూడా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు.

## హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా వడ్డేపల్లి వెంకటరమణ.

### మండల అధ్యక్షుడిగా వెన్న రాజు నియామకం.

**హుస్నాబాద్ జూన్ 22 (తెలంగాణ వాణి ఆర్ సి)**



హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వెన్న రాజు, హుస్నాబాద్ మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వడ్డేపల్లి వెంకటరమణలను టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్ నియమించారు. ఈ సందర్భంగా ఇద్దరు నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ నియామకానికిసహకరించిన రాష్ట్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో లేని సమయం లో కూడా పార్టీ బలోపేతానికి వెన్న రాజు, వడ్డేపల్లి వెంకటరమణలు అంకిత భావంతో పని చేశారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వెన్న రాజు తన స్వగ్రామమైన మాలపల్లిలో తన సతీమణి వెన్న స్వర్ణలతను కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టి గెలిపించుకున్నారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేశారు.మరోవైపు హుస్నాబాద్ మున్సిపల్ 2026 ఎన్నికల్లో వడ్డేపల్లి వెంకటరమణ కీలక పాత్ర పోషించారు. మున్సిపాలిటీలో 20 వార్డుల్లో 16 స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన చేసిన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం ఈ బాధ్యతలను అప్పగించినట్లు తెలుస్తోంది. వి.వెంకటరమణ, వెన్నరాజు లనియామకంపై హుస్నాబాద్ మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, హుస్నాబాద్ మండల, పట్టణ కాంగ్రెస్, యువ జన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ ఆదేశాలకు అనుగుణం గా పని చేస్తూ హుస్నాబాద్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ స్వాధీనం

**వీణవంక, జూన్ 22, (తెలంగాణ వాణి ప్రతినిధి ) :**



వీణవంక మండల పరిధిలోని హిమ్మత్ నగర్ గ్రామ బస్ స్టాండ్ వద్ద అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. సోమవారం ఉదయం 7 గంటల సమయంలో ఎస్సై వీణవంక ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో ట్రాక్టర్ డ్రైవర్, యజమాని గట్టు శ్రీకాంత్ (28), కొండపాక గ్రామానికి చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ట్రాక్టర్ (నెం. టీ ఎస్ 02యు సి 8715), ట్రాలీ (నెం. టీ ఎస్ 02యు సి 8716)లను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఎస్సై హెచ్చరించారు

## అక్కన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బుర్ర ప్రభాకర్.

**హుస్నాబాద్ జూన్ 22 (తెలంగాణ వాణి ఆర్ సి)**



హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షుల నియామకాలను పార్టీ అధిష్టానం అధికారికంగా ప్రకటించింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఈ నియామకాలు అమల్లోకి వచ్చాయి. ఈ క్రమంలో అక్కన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బుర్ర ప్రభాకర్‌ను నియమించడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతం కోసం ఆయన చేసిన కృషిని గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించి నందుకు పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. అక్కన్నపేట మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, గ్రామ స్థాయి నుంచి పార్టీ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో బుర్ర ప్రభాకర్ సమర్థవంతంగా పనిచేస్తారని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల తరఫున పార్టీ అధిష్టానానికి, జిల్లా నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రత్యేకంగా స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు నూతన అధ్యక్షుడు బుర్ర ప్రభాకర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

- **హాస్టల్, విద్యాలయ ఆవరణ పరిశుభ్రంగా ఉండాలి**
- **జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల,జూన్ 22 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**





విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పోషకాహార భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సోమవారం తంగళ్ళపల్లిలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయంలో ఆమె ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ముందుగా డైనింగ్ హాల్‌ను సందర్శించిన కలెక్టర్, భోజనం చేస్తున్న విద్యార్థులతో మాట్లాడి వారికి అందిస్తున్న ఆహార పదార్థాల గురించి వివరాలు తెలుసుకున్నారు.ఆ రోజు మెనూ ప్రకారం ఏయే వంటకాలు వడ్డించారో అడిగి తెలుసుకోవడంతో పాటు మెనూ చార్ట్‌ను పరిశీలించారు. అనంతరం కిచెన్, గోదాములను సందర్శించి బియ్యం, పప్పులు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు.విద్యాలయంలో హాజరైన విద్యార్థుల సంఖ్యపై ఆరా తీసిన కలెక్టర్, అనంతరం వసతి గదులు, మరుగుదొడ్లు, విద్యాలయ ఆవరణను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థులందరూ క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హాస్టల్, విద్యాలయ ఆవరణ, వసతి గదులు, మరుగుదొడ్లు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం, విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# విద్యార్థులు,యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి...

**ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్**

**రాజన్న సిరిసిల్ల,జూన్ 22 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**



విద్యార్థులు,యువకులు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ అన్నారు.ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట్ గ్రామంలో ఆదర్శ పాఠశాలలో డ్రగ్స్ నివారణ కార్యక్రమాన్ని ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ డ్రగ్స్ వాడడం వల్ల కలిగే దుష్పరిణామాలను విద్యార్థులకు తెలియజేశారు. ఎక్కువగా 16 సంవత్సరాలు పైబడిన విద్యార్థులు, యువత ఈ డ్రగ్స్ బారిన పడుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులను డ్రగ్స్ కు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఎవరైనా చుట్టుపక్కల డ్రగ్స్ తీసుకున్నట్లు అనుమానం వస్తే 1908కు కాల్ చేసి తెలియజేయాలన్నారు. అదేవిధంగా విద్యార్థులు మెయిల్ ద్వారా కూడా సమాచారం ఇవ్వవచ్చని ,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆయన తెలియజేశారు.డ్రగ్స్ నివారణపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో రహీంఖాన్ పేట్ గ్రామ సర్పంచ్ కముటం లావణ్య రాములు, ప్రిన్సిపల్ గంగాధర్, ఉపాధ్యాయులు, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి.

**హుస్నాబాద్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్డీవో కు ఫిర్యాదు.**

**హుస్నాబాద్, జూన్ 22 (తెలంగాణ వాణి ఆర్.సి)**



హుస్నాబాద్ పట్టణంలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చాయని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు అయిలేని మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను ఏమాత్రం పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు న్నాయని విమర్శించారు. అడ్మిషన్ల పేరుతో, టీసీల పేరుతో, పుస్తకాలు, యూనిఫాంల కొనుగోళ్ల పేరుతో తల్లిదండ్రులపై అదనపు భారం మోపుతున్నారని అన్నారు. పాఠశాలల్లో సరైన ఆటస్థలాలు, పార్కింగ్ సదుపాయాలు కూడా లేకపోయినా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. హుస్నాబాద్‌లోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు సిండికేట్‌గా ఏర్పడి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. విద్యాశాఖ అధికారులు ఈ వ్యవహారంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో పాఠశాల యాజమాన్యాలు మరింతగారెచ్చిపోతున్నాయని, ప్రభుత్వం మాటలకే పరిమితమైందని విమర్శించారు. నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనిచో విద్యార్థులు, తల్లిదండ్రుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఉద్యమాన్ని చేపడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు యాస శ్రీనివాస్, కొమ్మెర నర్సింహారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తపస్ పల్లి రిజర్వాయర్లో ముంపు గురవుతున్న ప్రతి రైతుకు నష్టపరిహారం ఇవ్వాలి

- **భూములు నష్టం20 సంవత్సరాలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందక ఇబ్బందులు**
- **మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, మాజీ జిల్లా డైరెక్టర్ తేలు ఇస్తారీ వినతి పత్రం**

**కొమురవెల్లి.జూన్.22 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని తపస్ పల్లి రిజర్వాయర్ లో ముంపు గురవుతున్న రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని కొమురవెల్లి కి విచ్చేసిన ఇరిగేషన్ డి.ఈ అంజయ్య కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నష్టపోతున్న రైతుల పక్షాన ఫిషరీస్ కోపరేట్ సొసైటీ జిల్లా మాజీ డైరెక్టర్డైరెక్టర్ తేలు ఇస్తారీ వినత పత్రం ఇచ్చి రిజర్వాయర్ పరిశీలించి నష్టపోతున్న ప్రతి రైతుకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం వచ్చే విధంగా చూడాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో రైతులు తేలు పెద్దలు మొగుళ్ల చంద్రం రాజిరెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఇరిగేషన్ ఎ.ఇ రహిమాన్ కాలువల అసిస్టెంట్లు డ్యాం పై పనిచేసే వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు ఇరిగేషన్ డి.ఈ అందరికీ నష్టపరిహారం వచ్చే విధంగా చూస్తానని వారు అన్నారు.



## వావిలాల పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్‌ఓ

**జమ్మికుంట జూన్ 22, (తెలంగాణ వాణి ప్రతినిధి) :**

జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని హుజూరాబాద్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రభుదాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలోని రికార్డులు, రిజిస్టర్లు, ఫార్మసీ గదిని పరిశీలించి అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు.రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు ప్రణాళికలు రూపొందించి వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంచి పీహెచ్‌సీ లక్ష్యాలను సాధించాలని తెలిపారు. ఈ నెల 28న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ తనిఖీలో వైద్యాధికారిణి డాక్టర్ వరుణ, డాక్టర్ శ్రవణ్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ సదానందం, రజిత, కవితతో పాటు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయ ఈవోపై చర్యలు తీసుకోవాలి



**ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన మోచీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముత్యం**

**వేములవాడ,జూన్ 22 (తెలంగాణ వాణి ప్రతినిధి) :**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం ఈవో రమాదేవితో పాటు మరో 30 మంది ఆలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో బీజేపీ కౌన్సిలర్లతో కలిసి మోచీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, 17వ వార్డు కౌన్సిలర్ కొండ్లెపు ముత్యం జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఇటీవల తనపై జరిగిన ఘటనను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా,ఆయన స్పందించి సంబంధిత అధికారులకు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ముత్యం మాట్లాడుతూ, తాను దళితుడిననే కారణంతో ఉద్దేశపూర్వకంగా కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. స్వశక్తితో షాపు నిర్వహించుకుంటున్న తనపై ఆలయ ఈవో ఆదేశాలతో సుమారు 30 మంది ఆలయ సిబ్బంది దౌర్జన్యానికి దిగారని పేర్కొన్నారు. తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా, గౌరవాన్ని కించపరిచేలా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై మంగళవారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్‌ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.అనంతరం 16వ వార్డు కౌన్సిలర్ వంగల శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజాప్రతినిధిని కులం పేరుతో దూషించడం ఏ అధికారికైనా తగదని అన్నారు. ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన అధికారి తన స్థాయిని మరిచి షాపు నిర్వాహకుడిపై దాడి చేయడం, సిబ్బందిని ప్రేరేపించడం సమంజసం కాదని విమర్శించారు.ఏదైనా అక్రమ నిర్మాణం లేదా ఆక్రమణ ఉందని భావిస్తే సంబంధిత శాఖల ద్వారా నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అధికార దుర్వినియోగానికి పాల్పడకూడదని సూచించారు. దళితుడైన ముత్యంపై కక్షసాధింపు చర్యలకు బదులుగా ఆలయంలో భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలని కోరారు. క్యూలైన్లలో తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. జాతర గ్రౌండ్‌లోని షాపుల నుంచి లక్షల రూపాయలు అద్దె రూపంలో వసూలు చేస్తున్నప్పటికీ, వారికి తగిన సౌకర్యాలు కల్పించడంలో దేవస్థానం విఫలమైందని ఆరోపించారు.

ఇప్పటికైనా వ్యక్తిగత కక్షలకు తావులేకుండా విధి నిర్వహణలో పారదర్శకత పాటిస్తూ భక్తులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. జరిగిన ఘటనపై ఆలయ అధికారులు స్పందించి దళితుడైన ముత్యానికి క్షమాపణ చెప్పాలని బీజేపీ కౌన్సిలర్ పక్షాన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మైలారం శ్రీనివాస్, బిజెపి నాయకులు బోనాల శివ, లక్ష్మీనారాయణ,ఇతర బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓబీసీ సబను జయప్రదం చేయండి ప్రభాకర్ యాదవ్

**హైదరాబాద్/ శేరిలింగంపల్లి జూన్ 22(తెలంగాణ వాణి విలేకరి)**



శేరిలింగంపల్లిభారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వ 12 సంవత్సరాల విజయోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న బీజేపీ ఓబీసీ మోర్చా కార్యక్రమన్ని జయప్రదం చేయాలని ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రగుడ్ల ప్రభాకర్ యాదవ్ తెలిపారు. బుధవారం సాయంత్రం 6:00 గంటలకు మదీనా గూడ భూమీ బ్యాంక్వెట్స్ లో నిర్వహించనున్న సమావేశానికి బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్,బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు ఆలే భాస్కర్, రంగారెడ్డి అర్బన్ జిల్లా ఇన్‌చార్జ్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్

అలాగేములుగుజిల్లాఇంచార్జీ కొర్డాల నరేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు, అజిత్ కుమార్ లు హాజరవుతున్నట్లు కావునా అన్ని ఓబీసీ కులాల సంఘాల నాయకులు, ప్రతినిధులు, యువత, మహిళలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరనీ కోరారు.

## పర్యాటక శాఖ మంత్రిని కలిసిన రాజపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాజపేట జూన్: 22(తెలంగాణ వాణి విలేకరి)**
పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును రాజపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి రాజపేట గడికోటను పర్యాటక శాఖ కేంద్రంగా అభివృద్ధి చెందాలని కోరుతూ జూపల్లి కృష్ణారావును కలిసి వినతి పత్రం అందించారు. రాజపేట గడికోటకు ఉన్న ప్రాముఖ్యతను వివరించి కార్యకర్తలు దీనిని పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తే ఈ ప్రాంత పర్యాటక రంగం మెరుగుపడుతుందని మంత్రికి వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బావుల వద్ద దొంగల బీభత్సం

**మోటార్ల కేబుల్ వైర్లను ఎత్తుకెళ్లిన దొంగలు**





**కొమురవెల్లి . జూన్.22 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని కిస్టంపేట శివారులో వ్యవసాయ బావుల వద్ద మోటార్ల కేబుల్ వైర్లను ఎత్తుకెళ్లి దొంగలు బీభత్సం సృష్టించారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కొమురవెల్లి కిష్టంపేట గౌరయపల్లి గ్రామాలకు చెందిన సుమారు 17 మంది రైతుల బోరు , బావుల మోటార్ల కేబుల్ వైర్లను కట్ చేసుకుని ఎత్తుకెళ్లారనీ తెలిపారు. ఈ నెలలో మూడుసార్లు మోటార్ల కేబుల్ వైర్లను దొంగలించారని తెలిపారు. వరుస దొంగతనాలు జరుగుతున్నాయని స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం కిష్టంపేటకు చెందిన బొంగు శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వ్యవసాయ సీజన్లో ఇలాంటి ఘటనలు జరగడం వల్ల పొలం పనులకు అంతరాయం కలుగుతుందని, విలువైన కేబుల్ వైర్లను తిరిగి అమర్చుకోవాలంటే ఆర్థికంగా నష్టం వాటిల్లుతుందని తెలిపారు. వెంటనే దొంగతనాలకు పాల్పడుతున్న వారిని పట్టుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

## దేవాదాయ శాఖ డైరెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన సామాజిక కార్యకర్తలు



**భువనగిరి జూన్:) 22(తెలంగాణ వాణి విలేకరి**
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా పనిచేసి, తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ డైరెక్టర్ గా పదోన్నతి పై వెళ్ళిన ఎం. హనుమంతరావు ను సోమవారం హైదరాబాద్ లోని కార్యాలయంలో భువనగిరి కి చెందిన సామాజిక కార్యకర్తలు బర్రె సుదర్శన్, నల్ల కృష్ణ లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శాలువా మెమెంటో లతో ఎండోమెంట్ డైరెక్టర్ ఎం. హనుమంతరావు ను సన్మానించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ/ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్ మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో పనిచేస్తున్న ముఖ్యంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో పనిచేస్తున్న ఎస్సీ/ ఎస్టీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, పదోన్నతి విషయంలో పారదర్శకత పాటించాలని బర్రె సుదర్శన్ డైరెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా డైరెక్టర్ హనుమంతరావు ఆత్మీయంగా ఆహ్వానించారని, దేవాదాయ ధర్మాదాయ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు ముఖ్యంగా ఎస్సీ/ ఎస్టీ ల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు బర్రె సుదర్శన్ మీడియాతో తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

**ఇబ్రహీంపట్నం జూన్ 22 /తెలంగాణ వాణి విలేకరి/**



టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామానికి చెందిన కంఠం రూపకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పార్టీలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక చేయూత అందించడమే లక్ష్యంగాఅమలవుతోందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందే మారుతి,మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఖుతుబుద్దీన్ పాషా, కూన సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## డీఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు

**సంగారెడ్డి, జూన్ 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు నియమాలను పక్కనపెట్టి, అనేక ప్రైవేట్ పాఠశాలలు తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని ఆరోపించారు. పుస్తకాలు,



యూనిఫారాలు, ఇతర ఫీజుల పేరుతో అధిక మొత్తాలు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చుతున్నారని విమర్శించారు. ఫీజుల నియంత్రణపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, వెంటనే తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ ధర్నాలో బిఆర్ఎస్ విద్యార్థి విభాగ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేశారు. పరిస్థితిపై అధికారులు వెంటనే స్పందించాలని వారు కోరారు.

## సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన



**రాయికల్: జూన్ 22(తెలంగాణ వాణి):**
ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ (బాలికల) ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కళాబృందం సభ్యులు విద్యార్థినులకు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై సుధీర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని,ఎలాంటి చెడు అలవాట్లకు లోనుకాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఎక్కడైనా మాదకద్రవ్యాల వినియోగం లేదా విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వడంతో పాటు 1908 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు.మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని,విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్యాభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కళాబృందం సభ్యులు పాటలు,సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ యువత వ్యసనాలకు దూరంగా ఉండాల్సిన అవసరాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు పొన్నం రమేష్, రవీందర్, గంగజమున,నాగరాజు,పద్మజ,తిరుమల,వనిత,శ్రీకాంత్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పోలీస్ కళాబృందం సభ్యులు కమల్,ఇస్లావత్,గడ్డం రమేష్, హనుమంత్, సతీష్,సత్తయ్య,లక్ష్మణ్, కాంతయ్య పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**కలెక్టర్ ప్రతీక్ జైన్ హెచ్చరిక**

**సంగారెడ్డి, జూన్ 22 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పష్టమైన హెచ్చరిక చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు ఆశతో సమర్పించే ప్రతి ఫిర్యాదును అత్యంత బాధ్యతతో పరిశీలించాలని, నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం, నిర్లక్ష్యం, అలసత్వం కనిపిస్తే సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ప్రజావాణి అనేది ప్రజల సమస్యల పరిష్కారానికి ముఖ్యమైన వేదిక అని, దీనికి అధికారులు పూర్తి ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఫిర్యాదుపై ఫీల్డ్ స్థాయి పరిశీలన చేసి, న్యాయసమ్మతమైన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రామంచ భరత్‌కు అలిశెట్టి ప్రభాకర్ స్మారక పురస్కారం



**జమ్మికుంట, జూన్ 22, (తెలంగాణ వాణి ప్రతినిధి ) :**
ప్రపంచ సంగీత దినోత్సవం సందర్భంగా ప్రవీణ్ సల్వాజీ గ్రూప్ ఆధ్వర్యంలో కరీంనగర్ కళాభారతిలో నిర్వహించిన వరల్డ్ మ్యూజిక్ డే వేడుకల్లో ప్రముఖ వాగ్గేయకారుడు రామంచ భరత్‌కు విప్లవ కవి అలిశెట్టి ప్రభాకర్ మెమోరియల్ అవార్డు ప్రదానం చేశారు.గత 30 సంవత్సరాలుగా సామాజిక, సాంస్కృతిక, విప్లవోద్యమాల్లో తన రచనలు, గానంతో ప్రజలను చైతన్యపరుస్తూ కళారంగానికి విశేష సేవలందించినందుకు ఈ అవార్డుతో సత్కరించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో గ్రామాలు తిరుగుతూ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపిన ఆయన సేవలను నిర్వాహకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ గేయరచయిత వరంగల్ శ్రీనివాస్, వాగ్గేయకారుడు తెల్లం మురళీ మధు, సంగీత దర్శకుడు జీవిఎల్ నాందేవ్, నిర్వాహకుడు ప్రవీణ్ సల్వాజీ తదితరులు పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం గర్వకారణమని రామంచ భరత్ తెలిపారు. ఈ సందర్భంగా సకల కలల సాంస్కృతిక సంఘం, ప్రవీణ్ సల్వాజీ గ్రూప్‌కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## మత్తు పదార్థాలు జీవితాన్ని నాశనం చేస్తాయి

- **తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదవాలి**
- **యువత చదువుపై ఏకగ్రత పెంచుకోవాలి**

**హుజురాబాద్, జూన్ 22, (తెలంగాణ వాణి ప్రతినిధి ) :**
మత్తు పదార్థాలు వాడిన ప్రతి ఒక్కరి జీవితాన్ని నాశనం చేస్తాయని హుజురాబాద్ ఏసిపి మాధవి అన్నారు. కరీంనగర్ జిల్లా సిపి గౌస్ ఆలం ఆదేశాల మేరకు సోమవారం హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన మత్తు పదార్థాల అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎన్నో ఆశలు పెట్టుకొని చదివిస్తారని వారి ఆశయాలకు అనుగుణంగా చదివి ప్రయోజకులు కావాలని అన్నారు. మత్తు పదార్థాల వాడకం వల్ల సంఘ విద్రోహ చర్యలకు పాల్పడే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి విద్యార్థి తమ జీవితంలో ఒక గొప్ప ఆశయాన్ని ఏర్పాటు




చేసుకొని దానికి అనుగుణంగా చదవాలని అన్నారు. విద్యార్థులు చదువుపై ఏకాగ్రత పెంచుకోవాలని అన్నారు. విద్యార్థులు చదువుకునే విద్యాసంస్థల వద్ద పరిసర ప్రాంతాల్లో మత్తు పదార్థాలు వాడకం కనిపిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. వత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువుకు దగ్గరగా ఉంటే వృద్ధిలోకి వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ కరుణాకర్ తో పాటు కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ యాప్‌పై రైతులకు అవగాహన

**ఇబ్రహీంపట్నం జూన్ 22 /తెలంగాణ వాణి విలేకరి/**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో యూరియా బుకింగ్ యాప్‌పై రైతులకు అవగాహన కల్పిస్తూ మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకునే విధానం బుకింగ్ అనంతరం ఎంపిక చేసుకున్న డీలర్ వద్ద యూరియా పొందే ప్రక్రియను రైతులకు వివరించాం.అవగాహన కార్యక్రమంలో రైతులు తమ మొబైల్ ఫోన్లలో స్వయంగా యాప్‌లో నమోదు చేసుకుని యూరియా బుకింగ్ చేసుకున్నారు.యాప్ వినియోగం సులభంగా ఉండటంతో రైతులు సానుకూలంగా స్పందించారు. మండలంలో ఇప్పటివరకు 2,823 మంది రైతులు 2,877 బుకింగ్‌లు నమోదు చేసుకోగా, 8,758 యూరియా బస్తాలు బుక్ చేయబడ్డాయి. అందులో 6,790 యూరియా బస్తాలను



రైతులు ఇప్పటికే కొనుగోలు చేశారు. ప్రస్తుతం మండలంలో 8,558 యూరియా బస్తాల నిల్వ అందుబాటులో ఉంది. యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతులు ఇంటి వద్ద నుంచే సులభంగా బుకింగ్ చేసుకునే అవకాశం ఉందని, మండలంలోని రైతులందరూ ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజ్ కుమార్ తెలిపారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ 2026 శిక్షణా కార్యక్రమం విజయవంతం

**హైదరాబాద్ గచ్చిబౌలి జూన్ 22 (తెలంగాణవాణి విలేకరి)**



నారాయణ్ అమిత్ఐఏఎస్. ఈఆర్వో జోనల్ కమిషనర్ శేరిలింగంపల్లిజోన్ శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం రంగారెడ్డిజిల్లా తెలంగాణ రాష్ట్రంలోని052 శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన అన్ని బూత్ లెవెల్ ఏజెంట్లు బిఎల్ ఏ బూత్ లెవెల్ అధికారులు బి ఎల్ ఓ కోసం ప్రత్యేక సమగ్ర సవరణ 2026 పై సమగ్ర శిక్షణా కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో ఓటరు జాబితా సవరణ విధానాలు ,క్షేత్ర స్థాయి బాధ్యతలు, ఖచ్చితమైన. పారదర్శకమైన. సమ్మిళిత ఓటరు జాబితాల తయారీపై శిక్షణ ఇవ్వడం జరిగింది.
ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల భాగస్వాములు చురుకుగా పాల్గొని నిర్మాణాత్మకంగా చర్చించరూ అని నారాయణ్ అమిత్ ఐఏఎస్ వివరించారు ఈకార్యక్రమంలో ఆల్ ఏరోస్ ఉప కమిషనర్లు ఆల్విన్ సర్కిల్, మాదాపూర్ సర్కిల్, మియాపూర్ సర్కిల్ అలగే శేరిలింగంపల్లి సర్కిల్ ఉప కమిషనర్.ఏరోస్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ



**పెద్దపల్లి, జూన్ 22 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని పెద్దంపేట్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గ్రామ పంచాయతీ కార్యదర్శి నవీన్, పూర్వ విద్యార్థి పల్లె శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పలకలు, కంపాస్ బాక్సులు, పెన్నులు, పెన్సిల్లు, ఎరేజర్లు, బిస్కెట్లు అందజేశారు. ఈ సందర్భంగా, పల్లె శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న చిన్నారులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ద్వారా వారి చదువుపై మరింత ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులను అందించిన పల్లె శ్రీనివాస్ మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని, తమ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య మరింత పెరిగేలా ఉపాధ్యాయ బృందం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని చెప్పారు. నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని వెల్లడించారు.విద్యార్థులు కూడా అందించిన విద్యా సామగ్రిని ఆనందంగా స్వీకరించి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కార్యదర్శి నవీన్, జిపిఓ మర్రి శంకర్ స్వామి, పూర్వ విద్యార్థులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా పూర్ స్కూల్ లో సామూహిక అక్షరాభ్యాసం




**పటాన్ చెరు,/కల్హేర్, జూన్ 22, (తెలంగాణ వాణి రిపోర్టర్)**
: కల్హేర్ మండల పరిధి లోని కృష్ణా పూర్ ప్రాథమిక పాఠశాల లో సోమవారం నాడు సామూహిక అక్షరాభ్యాసం కార్య క్రమం ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి బి. సురేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలకల పై అక్షరాలు దిద్దించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయ జగన్మోహన్ రెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి సుధాకర్, కృష్ణాపూర్ సర్పంచ్ శశికళ తుకారం, తదితరులు పాల్గొన్నారు.



# చంచల్‌గూడ జైలుకు ప్రభాస్..
# 'స్పిరిట్' కీలక షెడ్యూల్ షురూ!

రెబల్ స్టార్ ప్రభాస్, స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న క్రేజీ ప్రాజెక్ట్ 'స్పిరిట్' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అయితే ఈ సినిమాకు సంబంధించిన కీలకమైన షెడ్యూల్ ఆదివారం నుంచి హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలులో మొదలుకానుంది. ఈ షెడ్యూల్‌లో హీరో ప్రభాస్ స్వయంగా పాల్గొనబోతున్నట్లు సమాచారం. కథలో ఎంతో కీలకమైన సన్నివేశాలను ఈ జైలు లొకేషన్‌లో చిత్రీకరించేందుకు చిత్ర యూనిట్ ప్లాన్ చేసింది. హై వోల్టేజ్ డ్రామా, యాక్షన్ సీక్వెన్స్‌లుగా సాగే ఈ సీన్స్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయని ఇండస్ట్రీ టాక్. సందీప్ రెడ్డి వంగా మార్క్ మేకింగ్ స్టైల్‌కు తగ్గట్టుగా ఈ షెడ్యూల్‌ను ప్లాన్ చేశారు. ఈ షెడ్యూల్ పూర్తవగానే ప్రస్తుత షూటింగ్ ఫేజ్ ముగుస్తుంది. వెంటనే ఎలాంటి బ్రేక్ లేకుండా తర్వాతి షెడ్యూల్‌ను మొదలుపెట్టేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న 'స్పిరిట్'పై ప్రభాస్ ఫ్యాన్స్‌లో ఇప్పటికే భారీ హైప్ నెలకొంది.



# 'సింగ్ గీతం'కు ఫ్యామిలీ ఆఫర్..
# తెలంగాణ మల్టీప్లెక్స్‌ల్లో టికెట్ ధర తగ్గింపు!

లెజెండరీ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు 61వ చిత్రంగా తెరకెక్కిన 'సింగ్ గీతం' సినిమా విమర్శకులు, ప్రేక్షకుల నుంచి మంచి పాజిటివ్ టాక్ తెచ్చుకున్న సంగతి తెలిసిందే. నాగ్ అశ్విన్ నిర్మించిన ఈ చిత్రంలో అయాన్, అహల్య ప్రధాన పాత్రల్లో నటించారు. అయితే సినిమాకు వచ్చిన పాజిటివ్ రెస్పాన్స్ నేపథ్యంలో మేకర్స్ తెలంగాణలోని మల్టీప్లెక్స్‌ల్లో టికెట్ ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటివరకు రూ. 200గా ఉన్న టికెట్ ధరను రూ. 175కు తగ్గించారు. ఫ్యామిలీ ఆడియన్స్‌కు సినిమా మరింత అందుబాటులో ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమాకు పలువురు సెలబ్రిటీలు ప్రశంసలు కురిపించగా, తాజాగా రెబల్ స్టార్ ప్రభాస్ కూడా సపోర్ట్ చేస్తూ ప్రమోట్ చేశారు. ఈ పాజిటివ్ ఎండార్స్‌మెంట్స్, టికెట్ ధర తగ్గింపు వీక్ డేస్‌లో సినిమా వసూళ్లపై ఎలాంటి ప్రభావం చూపుతాయో చూడాలి. ఈ చిత్రంలో శాలిని కొండెపూడి, నివేదా పేతురాజ్, శివన్నారాయణ, బెనర్జీ, తులసి శివమణి, అగు స్టాన్లీ చియెడోజీ కీలక పాత్రల్లో కనిపించారు. విజయ్ దేవరకొండ స్పెషల్ క్యామియోలో మెరిశారు. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించారు.



# లాభాల్లోకి సామ్ సినిమా..
# 'బంగారం' వసూళ్లు ఎంతంటే?

చాన్నాళ్ల తర్వాత 'మా ఇంటి బంగారం' సినిమాతో వచ్చిన సమంత.. బాక్సాఫీస్ దగ్గర రచ్చ చేస్తోంది. టాక్ ఓ మాదిరిగా వచ్చినప్పటికీ, స్కూల్స్ కూడా తెరిచేసినప్పటికీ ఫ్యామిలీ ఈ మూవీ చూసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అదంతా కలెక్షన్స్ రూపంలో కనిపిస్తోంది. రెండు రోజుల్లో ఊహించని వసూళ్లు రావడం ట్రేడ్ వర్గాలని ఆశ్చర్యపరుస్తోంది. ఇంతకీ ఎన్ని కోట్లు వచ్చాయి? సమంత ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'మా ఇంటి బంగారం'. ఇందులో హీరో ఎవరూ లేరు. నందిని రెడ్డి దర్శకత్వం వహించగా.. సామ్ భర్త రాజ్ నిడిమోరు, స్టోరీ అందించడంతో పాటు నిర్మాతగానూ వ్యవహరించారు. విడుదలకు ముందు ఓ మాదిరి హైప్ ఉన్నప్పటికీ థియేటర్లలోకి సినిమా వచ్చిన తర్వాత మంచి వసూళు రాబడుతోంది. తొలిరోజు రూ. 13. 15 కోట్ల గ్రాస్ రాగా.. రెండు రోజులకు కలిపి రూ. 28 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు పోస్టర్ రిలీజ్ చేశారు. అంటే రెండో రోజు ఏకంగా దాదాపు రూ. 15 కోట్లు వచ్చినట్లే. ఈ నంబర్స్ బట్టి సమంత సినిమా.. తొలి రెండు రోజుల్లోనే లాభాల్లోకి వచ్చేసింది. ఈ సినిమా సక్సెస్ అవడంతో పాటు సమంత జీవితంలోనూ మరో ముందడుగు వేసింది. ప్రస్తుతం ఈమె ప్రెగ్నెన్సీతో ఉంది. శనివారం జరిగిన సక్సెస్ సెలబ్రేషన్‌లో బేబీ బంప్‌తో కనిపించింది. ఈ ఏడాది డిసెంబరులోనే బిడ్డకు జన్మనివ్వబోతుందని కూడా మాట్లాడుకుంటున్నారు. గతేడాది డిసెంబరులో దర్శకుడు రాజ్ నిడిమోరుని సమంత పెళ్లి చేసుకుంది.

# 'చెన్నై లవ్ స్టోరీ'తో మరో బ్లాక్‌బస్టర్ ఖాయం..



యువ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న తాజా చిత్రం 'చెన్నై లవ్ స్టోరీ'పై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, పాటలు సినిమాపై ఆసక్తిని పెంచగా, తాజాగా తిరుపతిలో నిర్వహించిన 'జిగితార' సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో కిరణ్ అబ్బవరం చేసిన వ్యాఖ్యలు మరింత హాట్ టాపిక్‌గా మారాయి. ఈ సందర్భంగా మాట్లాడిన కిరణ్ అబ్బవరం, 'క' సినిమా మంచి విజయాన్ని సాధించిందని, 'కె ర్యాంప్'తో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్నామని, ఇప్పుడు 'చెన్నై లవ్ స్టోరీ' కూడా అదే స్థాయిలో విజయాన్ని అందుకుంటుందని పూర్తి నమ్మకంతో చెప్పారు. 'చెన్నై లవ్ స్టోరీ'లో తన పాత్ర ఇప్పటివరకు చేసిన సినిమాల కంటే పూర్తిగా భిన్నంగా ఉంటుందని కిరణ్ తెలిపారు. ఈ సినిమా కథ విన్నప్పుడు తన జీవితంలో జరిగిన కొన్ని సంఘటనలు గుర్తొచ్చాయని, ఆ కారణంగా ఈ కథతో చాలా ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యానని చెప్పారు. ఈ సినిమా నా జీవితంలో జరిగిన కొన్ని సంఘటనలను గుర్తు చేసింది. చాలా ఎమోషనల్‌గా ఫీలయ్యాను. ప్రేక్షకులు కూడా ఈ కథకు కనెక్ట్ అవుతారని నమ్ముతున్నాను అని కిరణ్ పేర్కొన్నారు.

# బిగ్‌బాస్ 10లోకి జబర్దస్త్ బ్యూటీ

## సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం!



తెలుగు బుల్లితెర ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'బిగ్‌బాస్ తెలుగు' పదో సీజన్‌కు రంగం సిద్ధమవుతోంది. ఇప్పటికే విజయవంతంగా తొమ్మిది సీజన్లు పూర్తి చేసుకున్న ఈ రియాలిటీ షో, ఇప్పుడు ల్యాండ్‌మార్క్ సీజన్‌గా పదో సీజన్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది. మేకర్స్ వరుస ప్రోమోలు, అప్‌డేట్స్‌తో ఆసక్తిని పెంచుతుండగా, కంటెస్టెంట్ల ఎంపికపై కూడా సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ప్రస్తుత సమాచారం ప్రకారం 'బిగ్‌బాస్ తెలుగు 10' ఆగస్టు చివరి వారంలో లేదా సెప్టెంబర్ తొలి వారంలో ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈసారి కూడా సెలబ్రిటీలతో పాటు సామాన్యులకు అవకాశం కల్పిస్తూ 'అగ్నిపరీక్ష 2' ద్వారా కంటెస్టెంట్లను ఎంపిక చేయనున్నారు. పదో సీజన్ కావడంతో హౌస్‌లో అనేక సర్‌ప్రైజ్‌లు, కొత్త గేమ్స్, వినూత్న టాస్కులు, భిన్నమైన కాన్సెప్ట్‌లు ఉండనున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ సీజన్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే పలువురు టీవీ నటులు, యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ల పేర్లు బిగ్‌బాస్ కంటెస్టెంట్ల జాబితాలో వినిపిస్తున్నాయి. పల్లవి గౌడ, తేజస్విని గౌడ, నందూస్ వరల్డ్ ఫేమ్ నందన, వాసంతి కృష్ణన్ కుటుంబ సభ్యులు, ఎక్స్‌ప్రెస్ హరి, నూకరాజు, రాకింగ్ రాకేష్, జ్యోతి, రాయల్ మెక్ రమణ, శివ్, కడలి సత్యనారాయణ, జబర్దస్త్ వర్ష, వర్షిణి, ప్రభాకర్ లేదా చంద్రహాస్ వంటి పేర్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే ఈ జాబితాలో తాజాగా మరో పేరు బలంగా వినిపిస్తోంది. ఆమెనే జబర్దస్త్ లేడీ కమెడియన్ పవిత్ర. జబర్దస్త్, శ్రీదేవి డ్రామా కంపెనీ వంటి పలు కామెడీ షోల ద్వారా మంచి గుర్తింపు సంపాదించుకున్న పవిత్ర ప్రస్తుతం బిగ్‌బాస్ సీజన్ 10లో పాల్గొనే అవకాశాలు ఉన్నాయని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఒకప్పుడు బ్యూటీ పార్లర్‌లో పనిచేసిన పవిత్ర, తన ప్రతిభతో, కష్టంతో బుల్లితెరపై ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. కామెడీ టైమింగ్, ఎనర్జీ, సహజమైన ప్రవర్తనతో ఆమె ప్రేక్షకులకు దగ్గరయ్యారు. గతంలో కూడా పవిత్ర పేరు బిగ్‌బాస్ కంటెస్టెంట్‌గా పలుమార్లు వినిపించింది. అయితే ఈసారి మాత్రం ఆమె హౌస్‌లోకి వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సోషల్ మీడియా వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే బిగ్‌బాస్ టీమ్ ఆమెతో చర్చలు జరిపినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. పవిత్ర నిజంగానే బిగ్‌బాస్ హౌస్‌లోకి అడుగుపెడితే ఎంటర్‌టైన్‌మెంట్‌కు కొదవ ఉండదని అభిమానులు భావిస్తున్నారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com